క్లుప్తంగా

ప్రజలు బీఆర్‌ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరు

అడ్డగూడూరు : ప్రజలు బీఆర్‌ఎస్ నమ్మే పరిస్థితిలో లేరని తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీలకు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి ఆధ్వర్యంలో మందుల సామేల్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా ల క్ష్మీదే వికాల్వ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామర్ల వీరయ్య ఆధ్వర్యంలో పూర్ణచందర్ రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్, మునుగోడు అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో కో -ఆప్షన్ సభ్యురాలు పోలినేని ఆనందమ్మ, స్వామిరాయుడు దంపతులు, మేదరి సంఘం యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం ప్రసాద్, జంగ వెంకటనర్సు, పిట్టల బాలయ్య, కొంతం సత్తయ్య, కన్నెబోయిన సతీష్, ఎం.డీ.అయాజ్, దాసరి ప్రవీణ్, కర్నాటి రవి ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, వెంకన్న పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

వలిగొండ : సీఎం కేసీఆర్‌తోనే రాష్ట అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ రాష్ట నాయకుడు చింతల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను అధికారంలోకి తీసుకురాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలుసం రమేష్, గోద శ్రీనివాస్, ఐటిపాముల సత్యనారాయణ, రవి, గసంగదారి రాములు, కళ్లెం మారయ్య, పలుసంరాజు,గూడూరు షేక్స్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

యాదగిరిగుట్ట: ఈ నెల 17న ఆలేరులో నిర్వహించనున్న గౌడ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజపేట, యాదగిరిగుట్ట ఆలేరు మండలంలోని గౌడ్‌లతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. సమావేశంలో తాళ్లగూడెం సర్పంచ్ భాస్కర్ గౌడ్, నాయకులు చంద్రగాని జహంగీర్ గౌడ్, మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్‌గౌడ్, పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, ఎరుకల హేమేందర్‌గౌడ్, కోల వెంకటేష్‌గౌడ్, గొట్టిపర్తి బాలరాజుగౌడ్, సీసా రమేష్‌గౌడ్, మచ్చ ముత్యాలుగౌడ్, మటూరి బాలయ్య గౌడ్, పాండవుల భాస్కస్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

ఆలేరురూరల్ : ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం ఆలేరు మున్సిపాలిటీలోని 6వ వార్డులో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కూళ్ల అంజయ్య, భిక్షపతి, కొలిపాక వెంకటేష్, రాజు, సిద్దులు ఉన్నారు. కార్యక్రమంలో కూళ్ల నర్సింహులు సిద్దిమల్లయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య, మల్లేష్, సిద్దులు, భాస్కర్ పాల్గొన్నారు.

ఆలేరులో జరిగిన అభివృద్ధి శూన్యం

గుండాల : తొమ్మిదిన్నరేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఆలేరులో జరిగిన అభివృద్ధి శూన్యమని బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని బండకొత్తపల్లి, వస్తాకొండూర్, పెద్దపడిశాల, తుర్కలశాపురం , గుండాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం దళితులను, మైనార్టీలను, సబ్బండ వర్గాలను మోసం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల నిధులను తప్పుదోవ పట్టించి సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేశారన్నారు. ఆయన వెంట బీజేపీ రాష్ట నాయకుడు దాసరి మల్లేషం, పెద్దపడిశాల సర్పంచ్ రావుల మల్లేష్, మండల పార్టీ అధ్యక్షులు మరాటి బీరప్ప, నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, రమేష్, విజయ్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట అభివృద్ధి

రామన్నపేట : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు అన్నారు. సోమవారం రామన్నపేటలో బీజేపీ అభ్యర్థి నకిరేకంటి మొగులయ్య తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం సుభాష్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాటిపాముల శివక్రిష్ణ, నాయకులు గోలి ప్రభాకర్, అక్కెనపల్లి సైదులు, దావనూరి వెంకటేష్, శానగొండ మల్లికార్జున్, తాటిపాముల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల పరిశీలన

- భువనగిరిలో నాలుగు, ఆలేరులో తొమ్మిది నామినేషన్లు తిరస్కరణ

భువనగిరి : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సోమవారం ముగిసింది. నామినేషన్లు వేసిన దరఖాస్తుదారులు, ఏజెంట్లతో జరిగిన స్క్రూటినీ ప్రక్రియలో భువనగిరి శాసనసభ నియోజకవర్గం నుంచి మొత్తం 29 మంది అభ్యర్థులు 44 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 25 మంది నామినేషన్లు చెల్లుబాటయ్యాయని, నాలు గు నామినేషన్లు తిరస్కరణ అయ్యాయని రిటర్నింగ్ అధి కారి పి. అమరేందర్ తెలిపారు. ఇందులో సరైన పత్రాలు సమర్పించని కారణంగా బీఎస్పీ అభ్యర్థి ఉప్పల జహంగీర్, తెలంగాణ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి కందాడి మణిపాల్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులు కిరణ్‌కుమార్, బండారు లింగంగౌడ్ నామినేషన్లను తిరస్కరించారు. ఈ నెల 15వ తేదీన వరకు నామినేషనను ఉపసంహ రించుకునేందుకు గడవు ఉందని తెలిపారు.

ఆలేరులో 22 నామినేషన్లు చెల్లుబాటు

యాదగిరిగుట్ట: ఆలేరు అసెంబ్లీ స్థానానికి వేసిన 31 నామినేషన్లలో 9 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించినట్లు ఆర్‌ఓ వీరారెడ్డి తెలిపారు. సోమవారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్లు వేసిన దరఖాస్తుదారులు, ఏజెంట్లతో జరిగిన స్క్రూటినీ ప్రక్రియలో నామినేషన్ పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ వీరారెడ్డి మాట్లాడుతూ 31 నామినేషన్లకు 9 మంది నామినేషన్లు తిరస్కరించామని, 22 మంది నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని తెలిపారు. ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్‌తో పాటు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునిత భర్త గొంగిడి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత, బీఎస్పీ అభ్యర్థి గంధమల్ల లింగస్వామి, నవ భారత నిర్మాణ సేవ పార్టీ అభ్యర్థి ఆరుట్ల వేణుగోపాలాచార్యులు, నవరంగ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొత్త కృష్ణ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థి గజ్జెల మైసమ్మ, స్వతంత్ర అభ్యర్థులు భానోతు వెంకటేష్, బోదాస్ మహేష్‌ల నామినేషన్లు తిరస్కరించామని తెలిపారు. ప్రతిపాదకుడి వివరాలతో పాటు రెండవ సెట్ నామినేషన్ పత్రం పార్ట్ 3 (ఎ)పై సంతకం చేయకపోవడంతో కుడుదుల నగేష్ నామినేషన్ తిరస్కరణకు గురైందని తెలిపారు. బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత కాంగ్రెస్ ప్రత్యామ్నాయ అభ్యర్థిగా రెండు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన అభ్యర్థి నామినేషన్లు చెల్లుబాటు కావడంతో ఆమె నామినేషన్ తిరస్కరణకు గురైంది. బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత భర్త గొంగిడి మహేందర్‌రెడ్డి వేసిన నామినేషన్‌లో బీఆర్‌ఎస్ నుంచి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే పార్టీ ప్రధాన అభ్యర్థి ప్రత్యామ్నాయ పేరు లేకుండా ఫారం - బీ దాఖలు చేయడంతో నామినేషన్ చెల్లదని అధికారులు తెలిపారు. బీఎస్పీ నుంచి నామినేషన్ దాఖలు చేసిన గంధమల్ల లింగస్వామి నామినేషన్ పార్ట్ 3 (ఎ)లో ఎలాంటి కాలమ్‌లు నింపకపోవడం.. సంతకాలు చేయకపోవడంతో నామినేషన్ తిరస్కరించారు. మిగతా అభ్యర్థుల నామినేషన్లలో సరైన వివరాలు నింపకపోవడంతో తిరస్కరించినట తెలిపారు.

గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయండి



మాట్లాడుతున్న గాదరి కిశోర్‌కుమార్

- బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్

అడ్డగూడూరు : తొమ్మిదిన్నరేళ్లలో తుంగతుర్తి నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని తుంగతుర్తి బీఆర్‌ఎస్ అ భ్యర్థి గాదరి కిశోర్ కుమార్ అన్నారు. సోమవా రం మండల పరిధిలోని డి.రేపాక, కంచనపల్లి, బొడ్డుగూడెం ,చిర్రగూడూరు ,కోటమర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ మూడు గంటల కరెంటు ఇస్తారన్నారు. సంక్షేమ పథకాల అములులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, సత్యం గౌడ్, కంచర్ల చలపతి రెడ్డి, వెంపల్ల నర్సిరెడ్డి, సర్పంచ్ కంమ్మపాటి పరమేష్, కుకునూరి వెంకట్ రెడ్డి, పాశం విష్ణువర్ధన్‌రావు, కన్నెబోయిన వీరస్వామి, ఎల్లంల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

గాదరి కిశోర్‌కుమార్ గెలవాలని పూజలు

బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ గెలవాలని కోరుతూ మండలంలోని గట్టుసింగారం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం సర్పంచ్ మద్ది సత్తయ్య, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నాల నవీన్ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అలువాల శంకర్, బంగ్లా వెంకన్న, నాగారాజు, మద్ది వెంకన్న, లక్ష్మణ్, సైదులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే వారిని గెలిపించాలి



ఓటు అభ్యర్థిస్తున్న కొండమడుగు నర్సింహా

భువనగిరి రూరల్ : నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే వారినే గెలిపించాలని భువనగిరి సీపీఎం అభ్యర్థి కొండమడుగు నరసింహ అన్నారు. . సోమవారం మండలంలోని ముస్త్యాలపల్లి, చీమల కొండూరు, వీరవెల్లి, బస్వాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, దాసరి పాండు, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, కృష్ణ, రాసాల వెంకటేష్, వడ్డెబోయిన వెంకటేష్, ఆంజనేయులు, కళ్యాణ్, లక్ష్మీ నరసయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేస్తాం



భువనగిరి టౌన్ : సీపీఐ నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : పార్టీలో చేరినవారితో కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

- భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వైఎస్‌ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సీపీఐ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రవేశపెట్టిందన్నారు. సీపీఐ శ్రేణులు చురుకైన పాత్ర పోషించి కాంగ్రెస్ గెలుపునకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, సీపీఐ నాయకులు ఏశాల అశోక్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఈ సారి కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో బీఆర్‌ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు పగడాల అంజయ్య, కార్యదర్శి చిన్నలచ్చి లింగస్వామి, కార్యకర్తలు సిర్పంగి రమేశ్, నర్సింహ, లింగస్వామి, చొప్పరి అంజయ్య, కొత్త రాజు, కాసం నర్సింహతో పాటు బీజేపీ పార్టీకి చెందిన గణేశ్, ప్రశాంత్, సాయి, కిరణ్, శంకరయ్య, టి. నర్సింహ ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, భూపాల్ రెడ్డి, సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి, కాంగ్రెస్ పగడాల నర్సింహ, మీసాల కృష్ణ, ఎలకరాజు వెంకటయ్య, చొక్కారెడ్డి, పగడాల యాదగిరి, ఐలయ్య, బాలస్వామి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ప్రగతినగర్, గాంధీనగర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన తనయుడు కుంభం శ్రీరాంరెడ్డి, అల్లుడు శ్రీనివాస్‌రెడ్డి సోమవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, మోటె రజిత రాజు, బ్లాక్‌కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కుడికాల స్రుజన, సీత సుధాకర్, జినుకల జయసూర్య, గౌరీశంకర్, పాండు, నీలమ్మ, సుధారాణిబాలరాజు పాల్గొన్నారు.

బీబీనగర్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు శ్యామ్‌గౌడ్, సత్తిరెడ్డి, వేణుగౌడ్, ఆగమయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామ గొర్ల కాపర్ల సంఘం అధ్యక్షుడు చిన్నం బాలేశ్వర్ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బింగి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఆరూర్ , గోకారం, ముద్దాపురం గ్రామాలకు చెందిన పలువురు నాయకులు సోమవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తి రెడ్డి ,బోళ్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య, ఎండీ రవూఫ్, సాయి, వెంకన్న పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం



వలిగొండ : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి



భువనగిరి రూరల్ : పార్టీలో చేరినవారితో బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

- బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

వలిగొండ : సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయమని భువనగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లోతుకుంట, నరసాయగూడెం, అరూర్, గురుంఅడ్డుపల్లి, వెంకటాపురం, వేములకొండ, ముద్దాపురం, చిత్తాపురం, గోపారాజుపెల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి పక్ష నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి ప్రజలు ఆగం కావొద్దన్నారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ 24గంట విద్యుత్, రైతు బంధు, రైతు బీమా పథకాలు అందజేస్తూ రైతులకు బాసటగా నిలిచారన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలు, పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ , వృద్దులకు ఆసరా పెన్షన్లు అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇస్తుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గొల్లెపల్లిలో వివిధ గ్రామంలో వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కొలుపుల అమరేందర్, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, వంగాల వెంకన్న, సురకంటి వెంకట్ రెడ్డి, పనుమటి మమత నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, కునపురి కవిత, చిట్టెడి జనార్దన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సామరాం రెడ్డి, కేసరి రాం రెడ్డి, కీసర్ల సత్తి రెడ్డి, చిట్టెడి వెంకట్ రాం రెడ్డి, మర్రి వెంకటేశం, కోడితాల నాగరాజు, ఆవుల నర్సింహ , సోలిపురం సాగర్ రెడ్డి, మాద శంకర్, తుమ్మల సంతోష్ పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలి

బీబీనగర్: భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ..నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి పైళ్ల వనితారెడ్డి కోరారు. సోమవారం మండలంలోని గూడూరు జైనపల్లి గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్ర మాల్లో కార్యక్రమంలో ఎంపీటీసీ స్వప్నరాజశేఖర్‌గౌడ్, నాయకులు గాదె కవితారెడ్డి, పిట్టల శ్యామల, శ్రీశైలం, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, శ్రీనివాస్, గాదె కవితారెడ్డి, అంజయ్య, బాలమల్లేశం పాల్గొన్నారు. పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

భువనగిరి రూరల్ : మండలంలోని ఎర్రంబెల్లి, అనాజీపురం, చీమల కొండూరు గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు సోమవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, మండల ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, కేశపట్నం రమేష్, గోద శ్రీనువాస్ గౌడ్, అబ్బగాని వెంకట్ గౌడ్, జక్కు రాఘవేందర్ రెడ్డి, పుట్ట వీరేష్ యాదవ్, కేతావత్ మహేందర్ నాయక్, గాదె ఆంజనేయులు, చీర్ల ఐలయ్య, విశ్వజిత్ ఠాకూర్ సింగ్, పెద్దింటి నరసింహ రెడ్డి, అశోక్, నల్లమాస రాజు, ఆయిటిపాముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భువనగిరి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకులు పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ కాజం అహ్మద్, కౌన్సిలర్ అజీమోద్దీన్, నిక్కత్ ఇక్బాల్, ఎండీ నయీం, ఎండీ మజహర్, అమీర్ అలీ, రహీం, ఎండీ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రధాని నరేంద్ర మోదీతోనే సాధ్యం

భువనగిరి : ఎస్సీ వ ర్గీకరణ ప్రధాని నరేంద్ర మోదీతోనే సాధ్యం అని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం కమిటీ వేస్తానని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో అయన పాల్గొని మాట్లాడారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీని గెలిపిస్తే భువనగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుతో పాటు ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. సంగెం, రుద్రవెల్లి గ్రామాల వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మూసీ ప్రక్షాళన చేయలేకపోయారన్నారు. తనకు ఒక్క సారి అవకావం ఇవ్వాలని అభ్యర్థించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గూడురు ఫౌండేషన్ ద్వారా కులవృత్తుల వారికి పనిముట్లు, నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్ ఇప్పిచ్చామన్నారు. సమావేశంలో దళిత మో ర్చా జాతీయ నాయకుడు వేముల అశోక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పాలాభిషేకం

భువనగిరి : ఎస్సీ వర్గీకరణకు ప్రధాని నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి ఆదివారం పట్టణంలోని బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జాతీయ నాయకులు వేముల అశోక్, మాయ దశరథ, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, శివ, భాస్కర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

- బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత



బొమ్మలరామారం : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత



ప్రచారంలో గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

బొమ్మలరామారం : బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత అన్నారు. సోమవారం మండలంలోని కాండ్ల కుంట తండా, చొప్పరిశెట్టి తండా, పాండు తండా, లక్కతండా, దేవుని తండా, భూక్యా తండా, కోమటి కుంట తండా, రామస్వామి తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలంటూ.. రైతు బంధును అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకీ ఈ ఎన్నికల్లో రైతులే కర్రుకాల్చి వాత పెడుతారన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైన దిగజారుతుందని విమర్శించారు. ఓటమి భయంతోనే తమ పార్టీ నేతలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిది ఆంధ్ర పాలసీ అని అభివృద్ధి బాటలో పయనిస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేసుకోవద్దన్నారు. ఒ ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు ఆత్మీయంగా స్వాగతిస్తున్నారని భారీ మెజార్టీతో తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రామచంద్రారెడ్డి, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారయణ, పీఏసీఎస్ చైర్మన్ గూడే బాల్ నర్సింహ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రాజన్ నాయక్, ఎంపీటీసీ అనిత ఈశ్వర్ గౌడ్, మన్నె శ్రీధర్, ఉమ్లా, దామోదర్ గౌడ్ సర్పంచ్‌లు కళ్యాణి పాండు నాయక్, మేడబోయిన గణేష్,కూర వెంకటేష్,ఆశోక్ నాయక్, కట్టా శ్రీకాంత్ గౌడ్ మహేష్ గౌడ్ ప్యారారం రాములు, జూపల్లి భరత్, కుక్కదువ్వ ఉపేందర్, గణేష్, రమేష్ నాయక్, బండి మహేష్ గౌడ్,సాయి కుమార్ పాల్గొన్నారు.

మా అమ్మను గెలిపించాలి

ఆత్మకూరు(ఎం): ఆలేరు నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మా అమ్మను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత కూతుళ్లు అంజనీరెడ్డి, హర్షితరెడ్డి సోమవారం మండలంలోని పల్లెర్ల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నార్సింహరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే తెలంగాణ ఆగమైపోతది : గొంగడి సునీత

మోటకొండూర్: కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే రాష్ట్రం ఆగమైపోతదని బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు సికింద్రనగర్, కాటేపల్లి, చాడ, కదిరేణిగూడెం, ముత్తిరెడ్డిగూడెం, కొండాపూర్, నాంచారిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కల్లూరి రామచంద్రారెడ్డి, చామల ఉదయ్‌చందర్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, బొట్ల యాదయ్య, మల్గ సిద్దులు, ఎగ్గిడి కృష్ణ, బీస కృష్ణంరాజు, మంత్రి రాజు, ఆడెపు విజయ, పైళ్ల వినోద, పాండు, మమత తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లికి చెందిన పలువురు నాయకులు సోమవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బట్టకిర్ భిక్షపతి, తొంట కృష్ణ, మేట సత్తయ్య, పజ్జ బీరప్ప, రాజాపేట మండలం కుర్రారంకు చెందిన గజం కర్నాకర్, జూకంటి మధు, గొల్లపల్లి సత్తయ్య, చిట్యాల రామయ్య, చల్లూరుకు చెందిన గుంటి నర్సింహులు, కీసరి బాలయ్య, మాటూరి రాజయ్య, గంగు రాజిరెడ్డి, ఇస్లాం నగర్‌కు చెందిన బిక్కం సాబ్, హుస్సేన్, సుభాన్‌సాబ్, భల్లాల్, హిమామ్, బాబు, తుర్కపల్లి మండలం కేవులతండాకు చెందిన ధారావత్ బిక్షపతి, శ్రీకాంత్, అకిల్, గణేష్, పరమేష్, యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లికి చెందిన ఎర్రవెల్లి రామచంద్రం, వడ్లకొండ ప్రహ్లాద్, నేరేడు శివ, దుబ్బ రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రజలంతా కాంగ్రెస్ వైపే

భువనగిరిటౌన్ : అన్నివర్గాల ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్, అసెంబ్లీ అధ్యక్షుడు మహ్మద్ అవైస్‌చిస్తీ లు అన్నారు. సోమవారం భువనగిరి యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాకునూరి మహేంద్, రాజు, వడిచర్ల శరత్, ప్రదీప్, గిరీష్ ఉన్నారు.

తాళ్లపెల్లి వెంకటమ్మకు నివాళి

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటలో అంగన్‌వాడి సహాయకురాలు తాళ్లపెల్లి వెంకటమ్మ(85) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ జ్యోత్స్న, సూపర్‌వైజర్ జ్యోతిలు వెంకటమ్మ మృత దేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం డిపార్ట్‌మెంట్ నుంచి రూ. 10వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందచేశారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్‌రెడ్డి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగమ్మ, యశోద, మమత పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు ఘన స్వాగతం

యాదగిరిగుట్ట : కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, ముషీరాబాద్‌లో ముఠా గోపాల్ ఎమ్మెల్యే కావాలని హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన వినోద్‌కుమార్ యాదాద్రి లక్ష్మీనరసింహ ఆలయం వరకు చేపట్టిన పాదయాత్రకు సోమవారం స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అనంతరం వినోద్‌కుమార్ యాదాద్రీశుడిని దర్శించుకుని పూజలు చేశారు.

తైక్వాండో అసోసియేషన్ జిల్లా ఇన్‌చార్జ్ లుగా శ్రీకాంత్, సైదులు

భువనగిరి : తైక్వాండో అసోసియేషన్ జిల్లా ఇన్‌చార్జ్ లుగా పట్టణానికి చెందిన శ్రీకాంత్, సైదులును నియామిస్తూ సోమవారం తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ కురవ శ్రీహరి, అధ్యక్షులు శ్రీనివాస్‌లు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు

భువనగిరిక్రైం : ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి సోమవారం తెలిపారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ భువనగిరి పరిధిలో 8.35 లీటర్ల మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యాన్ని తరలిస్తే, శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

అనాథలకు చేయూతనివ్వాలి

చౌటుప్పల్ : అనాథలకు చేయూతనివ్వాలని సీఐ ఎస్.దేవేందర్ అన్నారు. మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామంలోని వెబర్ చైల్డ్ హోమ్‌లో విద్యార్థులతో కలిసి ఆదివారం దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతి కోటేశ్వరరావు, శైలజ, వలి, దిలీప్, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ బలగాలతో సోమవారం రాత్రి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో చౌటుప్పల్ రూరల్ సీఐ మహేశ్, ఎస్ఐలు మందాడి విక్రమ్‌రెడ్డి, సురేశ్, ఏఎస్ఐ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సీఐ సీహెచ్ మోతిరామ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నుంచి కొరటికల్, మొరిపిరాల రోడ్డు వరకు సీఐఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దొమ్మేటి నాగరాజు, ఏఎస్ఐ సైదులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోద యాదగిరి ఆశయసాధనకు కృషి చేయాలి

యాదగిరిగుట్ట : స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఐ నాయకుడు గోద యాదగిరి ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గోద యాదగిరి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపానికి, చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బండి జంగమ్మ, కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, మండల కార్యదర్శులు జిల్లా జానకిరాములు, చిగుళ్ల లింగం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కోశాధికారి పేరబోయిన మహేందర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, కార్యవర్గ సభ్యులు రాయగిరి బాలకిషన్, ఇస్తారి, చందు నాయక్, ఎర్ర శ్రీను, సత్తిబాబు, వీరమణి, మూరారి శంకర్, పేరబోయిన కిష్టయ్య, పాకల పాటి రాజు, నర్సింహ, రాములు తదితరులు పాల్గొన్నారు.

'కాళోజీ' కి ఘన నివాళి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణరావు వర్ధంతిని సోమవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి, మలి దశ ఉద్యమాల్లో ఆయన పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పురుగుల కృష్ణ, పంగ యాదగిరి, పురుగుల మల్లయ్య, నల్ల సతీష్, కోమటి అజయ్, పరశురాములు, రవి, నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.